ఖూంసణా జోం శీలకము

భూరిగుణజాల శతకము.



నైజాం యిలాకా మధిర తాలూకా

మాటూరు గ్రామవాస్తవ్యులు

మాటూరు వెంకటప్పయ్యకవిచే

రచింపఁబడినది

ప్రకాశకులు.

మాటూరి నర్సింహారావు గిర్దావరు కొమారుడు

మాటూరి అప్పారావు,

మాటూరు, మధిర తాలూకా, ఒరంగలు జిల్లా,

నైజాము రాష్ట్రము

మంజువాణీ ముద్రాక్షరశాల,

ఏలూరు

1922.

3 అణాలు.

పీఠిక

ఈ గ్రంథమును రచించిన మాటూరు [redacted] గారు సుమారు 50 వత్సరముల క్రిందటి వరకు జీవించియుండిరి. వీరు ఆరువేల నియోగిశాఖ బ్రాహ్మణులు, మాటూరు గ్రామమునకు కరిణీకమును జేయుచు, జిల్లాబందీ యేర్పరచినపుడు కంభంమెట్టు తాలూకాలో సిరుదావరు (రివెన్యూ ఇనస్పెక్టరు) గానుండిరి.

వీరు పలువురు పండితులతో సహవాసము సలుపుచు నలవరిచి కొనిన పాండితితో నీశతకము వ్రాసియున్నారు.

ఇందు కవి తన భక్త్యావేశమును జూపుటయే గాక, పాండితీవైభవమును జూపి యున్నారు. అచ్చటచ్చట కొన్ని చింత్యములగు ప్రయోగములున్నను మొత్తము మీద కవిత్వము ద్రాక్షాపాకమై యొప్పారుచున్నది.

ఈ గ్రంథము, తత్కవి పౌత్రుల యొద్ద నున్నది. అతిశైథిల్యము నొందుటచే చెన్నపురి ప్రాచ్యలిఖిత గ్రంథభాండాగారమునుండి ప్రతిని దెప్పించి, వారింటగల మాతృకతో సరిజూచి ప్రచురించినారు.

వారి పౌత్రులు మాటూరు అప్పారావు, కృష్ణారావు, నారాయణరావు సోదరులీగ్రంథమును బ్రచురించి ఆంధ్రదేశ వాఙ్మయమునకొక నూతనాలంకారమును, పితామహుని యెడల వారికిగల గౌరవాధిక్యమునకొక నూతన చిహ్నము నగపఱచియున్నారు.

ఇట్లు సజ్జనవిధేయుడు,
నందిరాజు చలపతిరావు.



శ్రీరాములు.

భూరిగుణజాలశతకము.



సీ॥ శ్రీరమావరుని ♦ నాచిత్తంబులోనిల్పి
సీసపద్యములు నేఁ ♦ జెప్పఁబూని
కొన్ని నిందాస్తుతుల్ ♦ గొన్ని స్తుతినిందలు
కొన్ని గూఢార్థముల్ ♦ గొన్ని తెనుఁగు
పారసీల్జులు ♦ పదంగుంభనంబులు
కొన్ని తత్వంబులు ♦ కొన్ని వరుస
చెప్పఁగా మదినూహ ♦ సేసితిఁగై కొను
వికలంబులేక ♦ నిర్విఘ్నముగను
గీ॥ పెరఁగఁ గృపజేసి వైఖరి ♦ పల్కు చిల్క
జిహ్వ రసమున వసియించి ♦ చెప్ప వలయు
భూరి గుణజాల మాటూరి ♦ పుర విఖేల
చన్న కేశవ నుతలీల ♦ స్వర్ణచేల॥ 1
సీ॥ గణము లెఱుంగ ల ♦ క్షణ సమాజంబులో
నప్పకావ్యము ఛంద ♦ మమర మెఱుఁగఁ

బ్రాపంబులును జెల్లు ♦ బళ్ళు నే నెఱుఁగను
లింగ నిర్ణయముల ♦ సంగ తెఱుఁగ
నీ పాద భక్తిచే ♦ నే జెప్పెదను గాని
నా ప్రజ్ఞ చేఁ గాదు ♦ నాగ శయన
వాఙుగులు మెన్నున్నఁ ♦ గరుణించవలెఁ గాని
చెఱుకుకు వంకైనఁ ♦ జెడున తీపి
గీ॥ భక్తి కారణమగు ముక్తిఁ ♦ బడయుటకును
చదువు కారణ మగునొకో ♦ సరసిజాక్ష॥ భూరి॥ 2

సీ॥ సరసిజానన దివ్య ♦ సత్కథామృత పాన
తృప్తిచే గాఢ సు ♦ షుప్తి నుండ
మెల్లగా దేవుల ♦ పల్లి సుబ్బారాయు
వర శాస్త్రి విధమున ♦ వచ్చి లేపి
చెప్పుము శ్రీ కృష్ణ ♦ సీస శతకమని
నా కానతియ్య మ ♦ ర్నాటి దినము
రాత్రి శేషాచల ♦ రామదాసుని భంగి
వచ్చి మేల్కొల్పి న ♦ న్మెచ్చి కలల
గీ॥ జెప్పుమన వారి యనుమతిఁ ♦ జేసి సఖుల
నద్భుతంబైన కల గంటి ♦ నాత్మలోన॥ భూ॥ 3

సీ॥ నేర్చి నేరక నేను ♦ కూర్చి చెప్పిన చోట
నక్షర లోపంబు ♦ నర్థ లోప
ములు చాల గలిగున్న ♦ ముఖ్యంబుగాఁజూచి
పెద్దలు బాగుగా ♦ దిద్ద మేలు

మూర్ఖచిత్తులు దీని ♦ మూల మెఱుంగక
తప్పు లందురు నోరు ♦ దిప్పు కొనుచు
నెవ్వడు చెఱుఁగుల ♦ నయు మొప్ప మీ యాజ్ఞ
చేతను బలుమారు ♦ శిక్షసేయ
గీ॥ వయ్య మీ యాజ్ఞ చేత గా ♦ దయ్య నేను
జెప్ప బూనితి నా ప్రజ్ఞ ♦ చేత గాదు॥ భూరి॥ 4
సీ॥ నియతి వివాహోప ♦ నయనుల మది నెంచి
భారతీ నాథునిఁ ♦ బ్రస్తుతించి
విజయం బొసంగి ని ♦ ర్విఘ్నత గాఁ జేయ
నే నేకదంతుని ♦ హెచ్చరించి
కావ్య ఛందంబులు ♦ గణ పద్ధతుల్ ద్దెల్య
వ్యాసాదులను కాళి ♦ దాసు నెంచి
తక్కిన కవులకు ♦ దండంబు గావించి
పెద్దల మదిలోన ♦ బేరు గొనుచు
గీ॥ సీస శతకంబుఁ జెప్పెద ♦ నాన చేత
గరుణ నామీఁదనుంచు మో ♦ కమలనాభ॥ భూరి॥ 5
సీ॥ శ్రీమనోంబుజమిత్రి ♦ శ్రీకర శుభగాత్రి
మిత్రకైరవపత్రి ♦ మిత్రనేత్రి
నిర్గుణాకరపాత్రి ♦ నిర్మల చారిత్రి
శతమఖ స్తోత్రి ♦ శశ్వత్పవిత్రి
భావజాంతకమిత్రి ♦ పాశబంధలవిత్రి
మణిగణ ఛత్రి ♦ రుక్మాంభనేత్రి

భర్మకశ్యపజైత్రి ♦ భవరోగ హారిమంత్రి
వితతారికానన ♦ వీతిహోత్ర
గోత్రిసుతజప్య మానని ♦ గూఢమంత్రి
మంత్రిశాస్త్రప్రవీణ దు ♦ స్తంత్రహరణ॥ భూరి॥ 6
శ్రీరమామణిచిత్త ♦ ఘోరసంగరధీర
కలుషాపహార సా ♦ గరగభీర
దుర్జనసంహార ♦ దుగ్ధాబ్ధిసంచార
మోహనాకార ని ♦ ర్మోహచార
కాంచనాంబరధర ♦ కామితమందార
కదనఖండనశత్రు ♦ గళనికార
నందగోపికిశోర ♦ మందరాచలధీర
విద్వేషమదహార ♦ వేదసార
సురధరాధర సంచార ♦ సుమణిహార
గోపికాహృద్విహార స ♦ ఖోపకార॥ భూరి॥ 7
విమతైభ హర్యక్ష ♦ విపులలోకాధ్యక్ష
దీనసంరక్ష కాం ♦ తేయపక్ష
పావదహనభక్ష ♦ దానవ కులశిక్ష
లోకైకపక్ష ♦ మహా కటాక్ష
పతితపావనదీక్ష ♦ భక్తౌఘ సురవృక్ష
కరుణారసామృత ♦ కలితవీక్ష
కౌస్తుభాంచిత వక్ష ♦ గజరాజభయమోక్ష

ధార్మికవిచక్షు వినుత గం ♦ ధర్వయక్ష
జితవిబుధ విపక్షసవసర ♦ సీరుహాక్షు॥ భూ॥ 8

అబ్జజాండ పిచండి ♦ లాబ్జసన్నిభవద
నాబ్జారి ధృతసుమి ♦ తాబ్జనాభ
అబ్జ నేత్రాబ్జభ ♦ వామరస్తోత్ర పా
దాబ్జాలయోరు ము ♦ ఖాబ్జభృంగ
ఆర్యసన్నుతధుర్య ♦ ధైర్యకోట్యార్యమ
తేజకామితదేవ ♦ భూజశౌరి
అమరారిమదహార ♦ ణారిధరాంచిత
బాహుద్వయోరు శో ♦ భాయమాన
అజయార్భటసింజినీ ♦ రవసుబాణ
బాణదైత్యకరచ్ఛేద ♦ భవవినాశ॥ భూరి॥ 9

మామనోంబుజబద్ధ ♦ మతాకామిత్రోద్ధ్నన
ఖండితా సురచయా ♦ ఖండభద్ర
నామకాంచనభూధ్ర ♦ దళితదానవగృధ్ర
పండితస్తోత్ర ♦ పద్మభవ్యగాత్ర
అశ్వంభరాభార ♦ విజయనుతాచల
తనయా మనోహార ♦ తారహార
అనుతలేఖర్ష భ ♦ విద్వేషమదహార
మహానియ్యకోటీర ♦ మహితశీర్ష
నిరునిభధైర్యలీలావి ♦ హారచర్య

సీ॥ అవనిప సంకల్ప ♦ భవజన్మభవమిత్ర
మిత్రాబ్జనేత్ర ప ♦ విత్రగాత్ర
కుజనితాత్మేశ్వర ♦ కుండలీవరతల్ప
వరద నేత్రశ్రవ ♦ వైరివాహ
పద్మాలయాచిత్త ♦ పద్మ సప్తతురంగ
కనక పీతాంబర ♦ కంబుకంఠ
జంగమస్థావర ♦ సంగమ జీవాత్మ
పరమాత్మ పరికల్ప ♦ భావసత్వ
గీ॥ దురితకానన కుద్దాల ♦ దుఃఖగోత్ర
జాలభిదుర సలిలపూర ♦ జలదగాత్ర॥ భూరి॥ 11

సీ॥ వరభక్త జనకల్ప ♦ వాయుభక్షణతల్ప
నీచదానవశిక్ష ♦ నిగమరక్ష
పన్నగారిధ్వజ ♦ భాసుర నేత్రాబ్జ
లోకేశవందిత ♦ లోకనాథ
దశకంఠలుంఠన ♦ దనుజాబ్జమాతంగ
భావుకప్రదవేష ♦ భక్తపోష
కలుషాబ్ధిబాడబ ♦ కౌస్తుభాలంకార
కామితమందార ♦ కదనశూర
గీ॥ యోగిహృత్కమల షట్పద ♦ నాగరక్ష
జానకీజాని కోదండ ♦ చక్రపాణి॥ భూరి॥ 12

సీ॥ శారద నీరద ♦ శరజాల జలజారి
రాజమార్గణసుధా ♦ రాసిదెగడి

నారద పారద ♦ నాగేంద్ర హలధర
కమల కాండంబుల ♦ గరిమమీర
హారకుంద పటీర ♦ తారకల్పకలాప
ఫేనగవ్యంబుల ♦ బిరుదుడించి
గోరాజ రాయంచ ♦ గోరాజవాహన
ఘనసారమల్లికా ♦ కాంతిదరిమి
గీ॥ ఘనత కెక్కెను నీకీర్తి ♦ కాంత నెంచ
దరమె శ్రీరామచంద్రసీ ♦ తాసమేత॥ భూరి॥ 13

—* ముక్తపదగ్రస్తము. *—

సీ॥ శంబరజాప్రియ ♦ శతకోటి సంకాశ
కాశసంస్తవనాభ్ర ♦ కేశమిత్ర
మిత్ర నీలోత్పల ♦ మిత్రరాజిత నేత్ర
నేత్రసంశోభిత ♦ నిగమసార
సారసస్తాన్వయ ♦ సాగరద్విజరాజ
రాజేంద్రనుత మహా ♦ రాజచంద్ర
చంద్రనిభానన ♦ సౌందర్య విలసిత
సితరోగ హారదితి ♦ సుతవిధార
గీ॥ ధారణాష్టాదియోగ వి ♦ ధాతృజనక
జనకరాడ సుతామోద ♦ జలజనాభ॥ భూరి॥ 14
సీ॥ కలితకాంచనచేల ♦ కాకుత్స్థకుల పాల
ఫాలలోచనమిత్ర ♦ భవ్యగాత్ర
గాత్ర సంభవ వంద్య ♦ ఘననీల శుభదేహ
దేహజారిస్తుత్య ♦ దేవరాజ

రాజసన్నిభ వక్త్ర ♦ రాజితగుణధామ
ధామకాంచన భూద్రి ♦ కామజనక
జనక జాతాధిప ♦ శరధి శాయిముఖాబ్జ
అబ్జజాండ పిచండి ♦ లార్యవినుత
గీ॥ వినుత సుతువాహ ♦ సర్వేశ విశ్వనాథ
నాథ నాథ దయానిధే ♦ నాగరక్ష॥ భూ॥ 15

సీ॥ వితతత్రిరేఖ సం ♦ స్థితభవ్య సుగ్రీవ
సుగ్రీవ సంస్మిత ♦ సుజనరక్ష
రక్షకదంబ ♦ చిద్రావణ శత్రుఘ్న
శత్రుఘ్న వందిత ♦ చరణపద్మ
పద్మాలయా భర్త ♦ ప్రసమిత గాంగేయ
గాంగేయ కటిసూత్ర ♦ కంబుధార
ధార ధరశ్యామ ♦ దనుజాబ్జ కరిరాజ
రాజసన్నిభవక్త్ర ♦ రమ్యగాత్ర
గీ॥ గాత్రసంభవ లావణ్య ♦ కంజనేత్ర
నేత్ర చామీకర రాసుర ♦ గాత్రహరణ॥ భూరి॥ 16

సీ॥ నీచదానవ శోష ♦ నిర్మలగుణధామ
ధామ క్షీధార్ణవ ♦ రామచంద్ర
చంద్రజూటార్చిత ♦ చరణాబ్జ కోమల
మలరాజ నిభధీర ♦ మంజుగాత్ర
గాత్రసంభవ వంధ్య ♦ గాంగేయ కటిసూత్ర
సుత్రామ వందిత ♦ గోత్రధార

ధారా ధృతశ్యామ ♦ దనుజాబ్జమాతంగ
అంగరా హిత్య ♦ శుద్ధాంతరంగ
గీ॥ రంగ దుత్తుంగ భవ భంగ ♦ రమ్యభావ
భావ భవ భంగ సంస్మిత ♦ భవ్యనామ॥ భూరి॥ 17

—* మత్తేభగర్భ సీసము. *—

సీ॥ వి.నుత మృత్యుంజయ ♦ విద్విష వ్రజహార
జిద్ధ్నెందు సద్వక్త్రి ♦ భా.నుజా స్త
ని.హాత్ర దైత్యవ్రజ ♦ నీరసంజనితభూ
యూశ్వేయసంసేవ్య ♦ తాం.ఘ్రిదేవ
ద్వి.శతకోట్యర్యమ ♦ దీప్తలాతలలస
చారిత్రియుద్యద్వ ♦ శా.బ్జనాభ
ని.హతదోషామల ♦ నీరజేక్షణత్రిలో
కాధారనాయ ♦ నా.ఖ్యదేవ
గీ॥ దేవదేవేశదుర్దాంత ♦ దివ్యతేజ
పక్షివాహనపద్మాక్ష ♦ పాపశిక్ష॥ భూరి॥ 18

—* గూఢపద లక్షణము. *—

సీ॥ జలములోనిద్దఱు ♦ జలచరంబులభంగి
తనువులుగలవారి ♦ తలంపుమాన
కానలోనిద్దఱు ♦ ఘనమృగంబులరీతి
తనువులుగలవారి ♦ తలంపుమాన
ద్విజకులంబునమంచి ♦ దివిజులిద్దఱియందు
దమకంబులోవారి ♦ తలంపుమాన

వీరవిక్రమరాజ ♦ శూరులిద్దఱియందు
తమకంబుతో వారి ♦ తలఁపుమాన
గీ॥ శుద్ధబుద్ధినినేప్రొద్దు ♦ బుద్ధిమాన
మానజిత్తముగుబ్బఁపు ♦ మానిసందు॥ భూరి॥ 19
సీ॥ గుర్తుబిడ్డన్నరా ♦ కొడుకుఁగూల్చినవాని
తండ్రితమ్మునిబావ ♦ తండ్రిమాకు
ఆరుమోములవాని ♦ మారుతల్లికితల్లి
తమ్మునితగుబావ ♦ తండ్రిమాకు
కొండాలములనుజి ♦ క్కులబొట్టుజడదారి
తండ్రితండ్రియొకన్న ♦ తండ్రిమాకు
తండాలుగలవేల్పు ♦ తపసితనయుమారు
తల్లిదండ్రియొకన్న ♦ తండ్రిమాకు
గీ॥ ధవళముఖపక్షివాహుఁడే ♦ తండ్రిమాకు
ధాతృజనకాబ్జనాభుఁడే ♦ తండ్రిమాకు॥ భూరి॥ 20
సీ॥ ఉదకంబులిఖియించి ♦ యుగ్రిసరసనిల్పి
జూడఁగాకమలమై ♦ సొబగుమీఱు
కమలమిత్రునినిల్పి ♦ కదసినతొలివారి
మాన్యగుహ్యాపతి ♦ మహిమదనరు
యప్పటనుదకంబుఁ ♦ దప్పకనుంచితే
భానుడై యొప్పారు ♦ భాసురముగ
శరభవాగ్రిజునిభా ♦ స్కరుపజ్జ రావింప
నేకాదశక్షర ♦ మేర్పడున్న

గీ॥ దండివానినిపరమప ♦ దంబుకనిచి
నట్టిశ్రీరామమూర్తిని ♦ నాత్మదలతు॥ భూరి॥ 21

సీ॥ మప్తమజలరాసి ♦ సత్త్వంబులంఘించి
యేడవవాఁడేలు ♦ వీడుఁజేరి
ప్రథముడైయష్టమ ♦ రథపుత్రివీక్షించి
మేటినాలవమూఁక ♦ మూఁటికనిపి
ప్రథమారిసుత పుత్త్ర ♦ పత్త్రెలు గావించి
తత్పురి రెండవ ♦ ధాటిఁ గూల్చి
వచ్చి నీ ముందర ♦ హెచ్చు శుభ స్థితిఁ
జెప్పగా కౌఁగిటఁ ♦ జేర్చినావు
గీ॥ దీని వివరంబు సర్వ ♦ దిగ్గేశు లంతురి
ఒనరఁ జెప్పితి నీకు దె ♦ ల్యనిది గలదె॥ భూరి॥ 22

సీ॥ ప్రథమ పుత్రిక జెట్టఁ ♦ బట్టినావని విందు
తల్లి బిడ్డను వావి ♦ దప్పె నంతురి
ద్వయమణి నీదు సు ♦ తై యుండెఁ నని విందు
హరుని పైఁ బడి నెత్తి ♦ హత్తె నంద్రు
మొదటి తనూజను ♦ మూఁడవ వా రెందు
నుంచిన కార్యంబు ♦ కొంచెమంతురి
భూరి చతుర్థుడు ♦ పుట్టు బంటని విందు
కోతుల దొరలతో ♦ గూడె నంతురి
గీ॥ అరయ నైదిఁట యంటె నీ ♦ యంఘ్రి యంతురి
భూతములరీతి చెలఁగు నీ ♦ ఖ్యాతియంతురి॥ భూరి॥ 23

సీ॥ ప్రథమ పుత్రాగ్రజుఁ ♦ బడగూల్చినా వంద్రు
రెండు నాదియు కండ్లు ♦ రెండటంద్రు
మూడవానుజు బట్టి ♦ మోదినావనియంద్రు
చతురిని తండ్రిని ♦ సుతుడయంద్రు
ఐదవశిష్యుల ♦ కాప్తుడ వీవంద్రు
ఆరవ శిష్యుల ♦ నణతువంద్రు
ఏడవ జనకుని ♦ జోడువస్త్రిండంద్రు
అష్టమనవముల ♦ కహితువంద్రు
గీ॥ పరగగ్రహములభావంబు ♦ బరగెనంద్రు
తెల్పఁబడియెనుభావంబు ♦ తేటపడఁగ॥ భూరి॥ 24

సీ॥ పద్మాలయాదేవి ♦ పాణిగ్రహంబుస
స్త్రీలుసుప్రీతిని ♦ వ్రాళ్ళులిచ్చి
చెప్పమునీవిభు ♦ చెల్వగునామంబు
లలిసనవారితో ♦ లక్ష్మిబలికె
మెరుపులఫణిరాజు ♦ పరమేష్టికవిశాలి
నీలంబులనుజెప్ప ♦ నేర్పుమించి
కడఁగిత్రివర్ణంబు ♦ గావించిమధ్యాక్ష
రంబులుజూడగా ♦ రమణుడగును
గీ॥ అట్టిగూఢపదంబున ♦ నమరునట్టి
స్వామిమమ్మేలు ♦ సతతంబు సౌఖ్యమిచ్చి॥ భూరి॥ 25

సీ॥ శ్రీరామనామనవి ♦ చిత్తగింపఁగవలయు
వినుపింతునొకమాట ♦ విస్తరిల్ల

వేదక్షరంబుల ♦ వేమనామంబులు
రాణించుకమలభవు ♦ రాజ్ఞియంగ
వినవయ్యావేశ్వర ♦ వినుపింతువివరంబు
నుదకంబుకమలంబు ♦ నుగ్రిబ్రిహ్మ
భారతిపార్వతి ♦ పద్మాలయాదేవి
యీజెప్పినవియందు ♦ నేర్పుసుంసు
గీ॥ భళిరనామప్రిభావంబు ♦ పలుకునెలంత
కోడలయ్యెనునీకింకఁ ♦ గొదువయేమి॥ భూరి॥ 26

సీ॥ తమ్ములపగవాని ♦ తలధరించినవాని
వానిమిత్రునిఁజూడ ♦ వరుసగాంతు
వారిలోనొకచెయ్యి ♦ వానివైరునిగూల్చు
వాసుఁడెవ్వఁడోఁవాని ♦ వరుసగాంతు
నప్పుకాన్పులజోడు ♦ విప్పుకన్నులవాని
గొప్పగానంఘ్రిల ♦ గురుతుగాంతు
గదలనిచెలిసుతు ♦ మదమడంచినవాని
వదలకవానినే ♦ వరుసగాంతు
రొమ్ముపైనాలిని ♦ రూఢిచేసినవాని
వంటమిరాతునే ♦ వరుసగాంతు
గీ॥ నాలిపైనాలుగలవాని ♦ కాప్తుదలంతు
బంటపైరుల పుట్టిల్లు ♦ ప్రిభువుదలంతు॥ భూ॥ 27

* క్రియాలంకారము. *

సీ॥ ద్విరదంబునడకతో ♦ సరిరాకవదనంబు
జెడితిర్గి కంఠంబుఁ ♦ జేరనురికి
సారసమ్మునమోము ♦ సరిరాకవదనంబుఁ
జెడితిర్గి భుజములఁ ♦ జేరనురికి
గగనంబునడుముతో ♦ సరిరాకవదనంబు
జెడితిర్గికుచములఁ ♦ జేరనురికి
పన్నగంబులువేణిఁ ♦ బరికించివదనంబు
జెడితిర్గి కురులను ♦ జేరనురికి
గీ॥ యబ్ధిబడివాడి ♦ యచలమైయార్భటించె
నిట్టుచేసినచెలినిజే ♦ పట్టినావు॥ భూరి॥ 28
సీ॥ మందరంబుమకార ♦ బిందువుకడఁబెట్టి
దరమయికంఠసుం ♦ దరతకోడి
కందరంబురకార ♦ బిందువుకడఁబెట్టి
మేఘమై కేశముల్ ♦ మృదువుకోడి
మకరిందుతిన్మఖ ♦ మగనికడనుబెట్టి
కదియయినమఁగుల ♦ సరణికోడి
గజభుక్కుకారంబు ♦ కడఁబెట్టివిముఖమై
భుజగమైనూగారు ♦ బోలనోడి
గీ॥ జలధిమింటికి ♦ నడవిపుట్టలనుజేరె
నిట్టిచక్కనిచెలినిఁచే ♦ పట్టినావు॥ భూరి॥ 29

* వరసలు. *

సీ॥ విరహాలవైరికి ♦ నరినందనునిమారు
తల్లిసుతుఁదొరకును ♦ తగినభంటు
ఆబంటుతోఁబుట్టిన్న ♦ నతనిపుత్రినియాలి
సోదరితనయుని ♦ సొబగుమేన
యల్లుఁడన్నకుమారు ♦ డతనితమ్ముని మేన
కోడలిపెదభావ ♦ కూర్మితండ్రి
తండ్రితనూజకు ♦ ధవునిగావ ర్తిల్లు
చున్ననిన్ను నిశంబు ♦ చూడఁగోరి
గీ॥ ప్రణుతిజేతునునామనః ♦ పద్మమందు
నిలిచికరుణించు ♦ ప్రమదంబునిడగవలయు॥ భూరి॥ 30
సీ॥ తమ్ములపగతుని ♦ తండ్రిలోడాఁగిన
పగతునిసుతునకు ♦ పగతువీవె
అంగజాస్త్రోద్భవు ♦ నల్లుడన్నకుపిన్న
సుతుతనూజులబ్రోచు ♦ శుభగువీవె
తంటారుచేతులా ♦ తనియన్నశీర్షంబు
పగతుకోరలుగల ♦ ప్రభువువీవె
పుట్టిరిబ్బులకాని ♦ పొందుగూడినవాని
పొందుగూడినమహా ♦ ద్భుతుఁడవీవె
గీ॥ నగములకువైరి ♦ పగతునిపగతువీవె
పద్మములవైరి ♦ పగతుకుపగతువీవె॥ భూరి॥ 31

సీ॥ అరపదినూరాముల ♦ దొరవిల్లుయిల్లై
వారిముఖములబోలు ♦ వారిరౌతు
ఆబల్లిదునిజవ ♦ రాలిపేరిటసేన
యాసేనకధిపతి ♦ యైనవాని
వానిసత్పుత్రిని ♦ వానిపేరిటివాని
వానిపుత్రినిమిత్రి ♦ వానినేలు
వానిఁగాచినవాని ♦ వానియిల్లాలికి
తల్లినితలనిడి ♦ దనరువాని
గీ॥ వానికైరునినొక్కఁన ♦ వాఁడుమమ్ము
కరుణఁబ్రోచునునేవేళ ♦ ఘనముగాను॥ భూరి॥ 32

* ఆంధ్రభాషామిశ్రితమైన పద్యాలు. *

సీ॥ బహుసనాతనపరుఁడు ♦ బహువేషధారుఁడు
ముగ్గురుపురుషుల ♦ మూలపట్టు
ముగ్గురమ్మలపుట్టు ♦ మొదలెరింగినఁవాఁడు
కలువలమ్మతోచాల ♦ మెలఁగువాఁడు
మిత్రిగొంగతోచాల ♦ పొత్తుజేసినవాఁడు
తెలిమోరగద్దపై ♦ తిరుగువాఁడు
ముఖ్యపుత్రిఁడునాల్గు ♦ మోములుగలవాఁడు
అప్పలపాదంబు ♦ లడఁగువాఁడు
గీ॥ అట్టిపురుషుఁడవీవని ♦ యాత్మనమ్మి
వేఁడుకొంటినిరాగదే ♦ వేదవేద్య॥ భూరి॥ 33

సీ॥ వలిమల్లెలనియ త్తి ♦ కలుములజవరాలు
యేమహాత్మునిమీద ♦ నిక్కినిలిచె
మి త్తిగొంగనునెత్తి ♦ హత్తిమనుజుల్లు
యేపుణ్యపాదంబు ♦ నేర్చిపుట్టె
మనెమపాద్దులనోస ♦ ల్లనువారియుదేవర
యేమహామహాలునాభి ♦ కెలమింబుట్టె
చిలుకతత్తడిజాను ♦ వెన్నునకువింటిమగండు
యేఘనుపుత్రుండై ♦ యేర్పడుండె
గీ॥ పొసగపొలోగిరఘుతిండి ♦ పోతుతండ్రి
తండ్రియైనట్టి యమ్మహా ♦ ధన్యుఁదలఁతు॥ భూరి॥ 34
సీ॥ వేయుశిరంబులు ♦ వేయుజిహ్వలురెండు
వేలకన్నులుపెద్ద ♦ వేల్పునకును
నయనంబులెనిమిది ♦ నాలుగుమోరలు
రెండుహ స్తంబుల ♦ దండికొడుకు
పంచవక్త్రంబులు ♦ పదునేను కన్నులు
ద్విభుజుండు మిత్రుండు ♦ దేవరకును
జంటగారుకరిముల ♦ జంటముమ్మోములు
ధీరుండు దలఁప మి ♦ త్రుఁడిసుతుండు
గీ॥ వేయుకన్నులు శిరమొక్క ♦ వేల్పుపెద్ద
జోడుకాఁడైన వానినే ♦ జాడగాంతు॥ భూరి॥ 35
సీ॥ మినుకుపూసల దండ ♦ మినుసిగ దయ్యంబు
ఎరమ మిత్రుండన్న ♦ భయముగాదె

సాహసశ్రీఫణి విష ♦ జ్వాలల పరిపూర్ణ
పట్టెమంచంబన్న ♦ భయముగాదె
వేయుకేతులజోదు ♦ వేలుపుగనులన్న
యబ్బురంబైన భ ♦ యంబుగాదె
నాలుగుమోరల ♦ నాణ్యమహాపుత్రుని
బమ్మదేవరయన్న ♦ భయముగాదె
గీ॥ నిబ్బరంబుగఁబూనిన ♦ యబ్బురంపు
కతలమారివి నిన్నిక ♦ కనుటయెట్లు॥ భూరి॥ 36
సీ॥ పులుగుతత్తడిరౌతు ♦ బూచుల మొకమీదు
నెచ్చెలి కరివేల్పు ♦ లచ్చిమగఁడు
తరిగట్టుదాలుపు ♦ తపసిమేసెడి మేత
వ్రేతల పాలిట ♦ వెన్నదొంగ
పదివేసములసామి ♦ పలుకువెలఁదికి మామ
ఆల గాపరిమేలు ♦ మూలకారి
పచ్చవిల్తునితండ్రి ♦ పాలవెల్లల్లుఁడు
తమ్మిచూలికి తండ్రి ♦ తమ్మికంటి
గీ॥ పసిఁడిపుట్టఁపుదాలుపు ♦ పాముమీఁద
బండియేవేళ మమ్మేలు ♦ చుండుగాఁత॥ భూరి॥ 37
సీ॥ బుసకొట్టు నీపాన్పు ♦ విసపుకోరలదిట్ట
మొసఁగ నీమామకు ♦ విసపుపొట్ట
నీమరందినిజూడ ♦ నీటికాన్పులగొంగ
నలువుబిడ్డనుజేయు ♦ కలహాధంగ

నీబిడ్డబూచుల ♦ నేలిక తగుగరిత
వెసనీదునెచ్చెలి ♦ యినపుమేత
నీకొడుకు రెంకుగా ♦ నిరుదలల్ దయ్యంబు
సత్తెంబునీగరిత ♦ సత్తిమయము
గీ॥ నీవు సర్వోన్యమాయావి ♦ నీటికాన్పు
కంటినీ గుట్టుగనఁగ ము ♦ క్కంటివశమె॥ భూరి॥ 38

—* అంత్యనీమములు. *—

సీ॥ ఆణిముత్యమునాసి ♦ కాగ్రిమందుచెలంగ
జడవిడి శశిపువ్వు ♦ తడబడంగ
తలను పింఛపుదండ ♦ తళతళ మెరయంగ
మొలకట్టు చేలంబు ♦ ముడివిడంగ
రంగైన శాల్వచె ♦ రంగులుజారంగ
కటిసూత్రిముస గజ్జ ♦ ఘల్లసంగ
సరళిగామౌక్తిక ♦ సరులు చిక్కుబడంగ
మణికంకణంబు జం ♦ ఝణయనంగ
గీ॥ నీవు రాధామణిని జూడ ♦ నేగుతఱిని
సోయగంబెంత సొగసెంత ♦ సొక్కెంత॥ భూరి॥ 39

సీ॥ మూతిపీల్పునదుష్ట ♦ పూతకితెగటారె
కాలుమోపఁగబలి ♦ నేలదూరె
బదఘుట్టనలపెను ♦ బాముగర్వముదీరె
నీశరంబావాలి ♦ దూసిపారె
పడిపోరఁగా జాంబ ♦ వంతువేల్పులఖారె
వన్నెకెక్కెసరాధ ♦ నిన్నుకోరె

బోయఁడు నీపాద ♦ బొట్టనవ్రేల్జీరె
నీమఱఁది రుద్రుతో ♦ నెదిరిపోరె
గీ॥ బ్రణతులొనరింపమా పూర్వ ♦ భాగ్యమమరె
కలిమిచేకూరె కన్నుల ♦ కరువుదీరె॥ భూరి॥ 40

సీ॥ ధరియించవేకేల ♦ ధైర్యంబుగాఁ గొండ
గణనకు రాని గో ♦ గణములుండ
మురళి పూరించవే ♦ ముల్లోకములు నిండఁ
గోప భామల చిత్త ♦ మొప్పు చుండఁ
బాలించవే గొల్ల ♦ పల్లె వాడల నిండ
నల యాదవుల తపః ♦ ఫలము పండఁ
బోషించవే ప్రజల ♦ పొలుపొందగా నుండ
భువనముల్ నీ కుక్షి ♦ పొసఁగు చుండ
గీ॥ నీవు సృజియించు సుజనుల ♦ కీవె దండ
దండధరు బారి బడకుండ ♦ దవిలియుండ॥ భూరి॥ 41

సీ॥ నరకుఁ డెఱుంగు నీ ♦ కఱకు తూఁపుల తెంపు
యల కంసు డెఱుఁగు నీ ♦ బలము పెంపు
వంశ మెఱుంగు నీ ♦ వాతెర పూరింపు
రాధ యెఱుంగు నీ ♦ రతుల యింపు
నీటికాన్పు లెఱుంగు ♦ నీ నాభిలో సొంపు
నబ్ధి యెఱుంగు నీ ♦ యార్భటింపు
గోరాజెఱుంగు నీ ♦ గోవుల పోషింపు
బలి యెఱుంగును రసా ♦ తలము దింపు

గీ॥ దాసుఁ డెఱుఁగును నీ దయ ♦ దాపు బెంపు
నిర్జరారుల నమయింప నీ ♦ తలంపు॥ భూరి॥ 42

సీ॥ నీ ముద్దు గోపికా ♦ నికరముల్ వలపించు
నీ కృప దాసుల ♦ మూక గాంచు
నీ నగ వా రుక్మి ♦ ణీ మణిన్ గరగించు
నీ గుర్తు సాధుల ♦ బాగు నెంచు
నీ తను వా మీాన ♦ కేతను హ్రాసియించు
నీ కాంక్ష రాధపై ♦ నెళవలించు
నీ గరి మా నందు ♦ నగరిని చరియించు
నీ చూపు దీనుల ♦ నిర్వహించు

గీ॥ నీవు కల్పించు సుజనుల ♦ నీవె బెంచు
నాథ్యుఁడవు నీవు నాదు మొ ♦ రాలకించు॥ భూరి॥ 43

సీ॥ అల భీష్మపై కేగ ♦ నమరె నీ చే కోల
అత్తరి క్రీడి ని ♦ న్నాపె చాల
మును జరాసంధుని ♦ మోదినావట తూల
వీరులతో నీకు ♦ వైర మేల
అత్త రాధామణి ♦ హత్తితి కెంగేల
వరుస గాదని బల్క ♦ నొక్క బాల
దోర్బలంబున బలిని ♦ దూలించితివి నేలఁ
బుణ్యాత్మకుని బల్మి ♦ పుచ్చ నేల

గీ। నట్టు చేయఁగ నేల యీా ♦ రట్ట డేల
నంద వరబాల సతత గో ♦ బృంద పాల॥ భూరి॥ 44

—* నిందాస్తుతి *—

సీ॥ అలపొన్న వలఁగొన్న ♦ చెలులున్న తావున
దెలసెరా నీ బిరుదు ♦ తేటపడఁగ
నీ జుట్టు వడిఁబట్టి ♦ నిన్గొట్టగా జెలు
ల్గంటిరా సచట నీ ♦ బంటు తనము
ఇండ్లిండ్ల లోపల ♦ నింతులతోఁ బొందు
వింటిరా నీ కీర్తి ♦ విశదముగను
అంగనల్ మొరఁ బెట్ట ♦ దొంగిలి బాల్దావఁ
దోచెగా నీదగు ♦ దొరతనంబు
గీ॥ అహహ యిటువంటి వాఁడౌట ♦ యఱయనైతి
భక్తజన పోషకుఁడ వని ♦ భ్రాంతి గొంటి॥ భూరి॥ 45
సీ॥ పుత్రుఁడౌ నరకుని ♦ పొలయించి పొలఁతుల
నాక్రమించితి వాప ♦ రాక్రమేమి
తల్లి బిడ్డను వావి ♦ దప్పి పెండ్లాడఁగ
కుల మెక్కువన్న యా ♦ ఫల మదేమి
మేనమామను బట్టి ♦ మృతుని జేసితి వన్న
కఠిన భావమె గాని ♦ ఘనత యేమి
అత్త రాధామణి ♦ నత్తగొన్నా వని
యాఖ్యతకలిగె నీ ♦ యల్పమేమి
గీ॥ నీవుచేసిన పనులన్ని ♦ నీకెమెప్పు
యితరులెవ్వరు జేసిరే ♦ యిట్టివిధము॥ భూ॥ 46
సీ॥ పేదవిప్రునికొంగు ♦ పేలాలుదినెనన్న
హీనతలేదాయె ♦ దీనపోష

శబరియెంగిలిపండ్లు ♦ చవిగొన్నవాఁడన్న
ఘృణత లేదాయె ♦ సుందరాంగ
కుండంటులేదని ♦ గొసరిమెక్కితివన్న
న్యూనత లేదాయె ♦ దాసవారి
శూద్రుడింటనుగుడుచు ♦ చున్నవాఁడనియన్న
నపకీర్తి లేదాయె ♦ నృపలలామ
గీ॥ కీర్తిగలపురుషుఁడవని ♦ నార్తిచేత
చాలవేడితినీపస ♦ దేలెనొర॥ భూరి॥ 47
సీ॥ ఇలసూనుపుత్రవర్తి ♦ యవ్వలుజేసియువిదలఁ
బట్టినవానికి ♦ పాపమెంత
స్త్రీసన్యాసంబిచ్చు ♦ తరుణినిగూల్చితే
బరికింపవానికి ♦ పాపమెంత
తండ్రిసుతుండొక్క ♦ తరుణిఁగూడినవారి
బంధుసన్నిమొనరింప ♦ పాపమెంత
తల్లిబిడ్డనుగూడి ♦ తగుదునేననుభువి
వానిపట్లనునొప్ప ♦ పాపమెంత
గీ॥ యిన్నిపాపంబులనియెవ ♦ రెన్నగలరు
లోకములవారికేగాని ♦ నీకులేదు॥ భూరి॥ 48
సీ। నీపెద్దతనయుండు ♦ నెఱిమోహమునగట్టు
పట్టినిగనితలఁ ♦ గొట్టఁబడియె
నీరెండవసుతుండు ♦ నీలకంఠునిచేత
భంగంబునొందియు ♦ నంగుఁడయ్యె

నీకూర్మిపౌత్రుండు ♦ నిఖిలలోకాలోక
కలహాశనుండని ♦ ఘనత కెక్కె
నీముద్దుమనమఁడు ♦ నిర్మలుఁడనిరుద్ధు
బాణాసురునియింట ♦ బద్ధుఁడయ్యె
గీ॥ ఔరమీవంటి పూరుషు ♦ లవనిగలరె
యింతచక్కఁగ దేలెనీ ♦ యింటివరుస॥ భూరి॥ 49

సీ॥ నీపెద్దతనయుండు ♦ యేపొప్పనస్సృజియించ
శాశ్వతహీనుండై ♦ సాగుచుండె
నీపిన్నతనయుండు ♦ నెమ్మి స్త్రీపురుషుల
నతిమోహపరవశ ♦ గతులఁజేసె
నీయంఘ్రిపుత్రియా ♦ నిఖిలపావనిగంగ
యప్పులపుట్టయై ♦ యతిశయిల్లె
నీపెద్దకోడలు ♦ నిఖిలరచ్చలయందు
వాతెరట్టనుపేరు ♦ వాసుకయ్యె
గీ॥ సిరియునీభార్యచంచల ♦ చిత్తయయ్యె
నింతచక్కఁగ దేలెనీ ♦ యింటివరుస॥ భూరి॥ 50

సీ॥ పొంచిమాటాడ్డియా ♦ మంచివాలినిద్రుంచి
కిష్కింధసుగ్రీవు ♦ కిచ్చినావు
రణరంగదోర్బలు ♦ రావణుదుంచిత
త్పురివిభీషణునకు ♦ బరపినావు
నీసుమిత్రాపుత్రు ♦ నించుకనెపముంచి
మించనివేళనం ♦ పించినావు

పాదుకాద్వంద్వంబు ♦ భరతునికిప్పించి
తపసివేషముచేత ♦ దనిసినావు
గీ॥ తీర్పరివెమంచినడతల ♦ దీర్చినావె
అన్నతమ్ములతగవుని ♦ న్నడుగబాగ॥ భూరి॥ 51

సీ॥ పుణ్యజనపురంబు ♦ వృషవశ్వసుతునిచే
నగ్నిబెట్టించిన ♦ యాథ్యతేమి
కందర్పశరముల ♦ గాసియైవచ్చిన
దనుజబాలికముక్కు ♦ దరుగుటేమి
సద్గుణ వ్రాత భూ ♦ జాత సీతనుదెచ్చి
అగ్ని గుండంబులో ♦ ననుపుటేమి
వాలి మహాబల ♦ శాలిని బడఁగూల్చి
తారనేడ్పించు నీ ♦ ధర్మమేమి
గీ॥ యెట్లుచేసిననీపని ♦ కెగ్గుగలదె
నిబిడమాయావి నిన్నన ♦ నేమిఫలము ॥భూరి॥ 52

సీ॥ వక్త్రియానల చతు ♦ ర్వక్త్రుఁడు బెట్టునా
యతనంత తలగొట్టు ♦ యతఁడెకాని
భావయానల పంచ ♦ వదనుఁడు బెట్టునా
యతనంత తామసుం ♦ డతఁడెకాని
మనమడా జడదారి ♦ మమతచేబెట్టునా
యతనంత కలహక ♦ గ్రతఁడెకాని
అల్లుఁడౌరత్నాక ♦ రాఖ్యుండు బెట్టునా
యతనంతకారువా ♦ డతఁడెకాని

గీ॥ నీకుపెమదురె నీవారు ♦ నీరజాక్ష
యెటులసంసార సాగరం ♦ బీదగలవు॥ భూరి॥ 53

—* స్తుతినిందలు. *—

సీ॥ వృషదశ్వ సూనుండు ♦ బిరుదుబంట్లై యుండ
సప్తాశ్వసూనుండు ♦ సఖ్యుఁడుండ
శక్రిజాత్మ సుతుండు ♦ సహకారియైయుండ
భల్లూకపతినీకు ♦ బాసటుండ
నల సుషేణుఁడునీకు ♦ సమ్మోదవాహుండ
నీలుండు నీకడ ♦ నిలిచియుండ
నీ సోదరుఁడుభక్తి ♦ నీవెంటనేయుండ
తగవిభీషణుఁడు నీ ♦ దండనుండ

గీ॥ పొంకముగనబ్ధిగట్టి యా ♦ లంకజొచ్చి
కర్బురాళిని గూల్చ నీ ♦ కబ్బెనౌర॥ ॥భూరి॥ 54

సీ॥ మత్స్యంబునీటిలో ♦ మసలకదూరును
కమఠంబుగిరిక్రింద ♦ కరుగుచుండు
వరహాంబుచల్లని ♦ పొరియలలోడాఁగు
సింహాంబు గుహాలను ♦ జేరుచుండు
పొట్టివానికిచాల ♦ దిట్టతనంబుండు
బాపఁడుభోజన ♦ భాజనుండు
రాచవాడెప్పుడు ♦ రణముసేయఁగఁగోరు
హాలికుండు దున్నునో ♦ గలఁడుచూడ

గీ॥ శుద్ధబుద్ధుని కలికికే ♦ బుద్ధిలేదు
యట్టిపోకిళ్ళు నీకెట్లు ♦ పట్టుబడెనో॥ భూరి॥ 55

* మ్లేచ్ఛభాషామిశ్రితమైన పద్యములు. *

సీ॥ అష్టదిక్ప్రభువరు ♦ లవు సుబేదారులు
బ్రహ్మాది నవకంబు ♦ బల్వజీర్లు
జల్దామరులుహాలో ♦ జ్జనుచోబుదారులు
నశ్వనీదేవతు ♦ లాజ్ఞదార్లు
జోకైన శశిరవుల్ ♦ జోసుమషాల్చీలు
రాజవర్గంబుమా ♦ రూజుదార్లు
చక్రవర్తులుధరా ♦ చక్రజమీాదార్లు
చిత్రగుప్తులునివి ♦ శిందబార్లు
గీ॥ భారిసదాఁర్లుహాయిల్కార్లు ♦ బలసికోల్వ
మించిబల్ పాదుషాహి వ ♦ హించితౌర॥ భూరి॥ 56

సీ॥ జల్దు ఘూడకుతురం ♦ జీల జీన్పోషకు
ధగధగధగధగ ♦ ధగయనంగ
కలికిబంగరురత్న ♦ ఖచితరికాబులు
తళతళ త్తళతళ ♦ తాయనంగ
కత్కుదీర్చిసలగాం ♦ చొక్కపుగుంఘురుల్
ఝుణఝుణఝుణఝుణ ♦ ఝుణయనంగ
గరిమతో శ్వేతమైన ♦ గగ్గరజేర్బందు
ఘులుఘుల్లుఘులుఘుల్లు ♦ ఘుల్లనంగ
గీ॥ కదమునడిచెడిసురఖురం ♦ గైనఘూడ
నెక్కితివిస్ఫూర్తి మెడలంగి ♦ సక్కమంగను॥ భూరి॥ 57

సీ॥ మెఱుఁగుకుళాయి క ♦ మ్మరుపట్టికింఖాబు
శాల్వచెరంగులు ♦ జారుచుండ

సరిఫేంచుతాయితుల్ ♦ సరిముప్వబాజీలు
నందెలుఘల్లని ♦ నందగించ
జిగిమించుపచ్చని ♦ జిల్గుబుటేదారు
చెంగుర్ఘురీపాగ ♦ రంగుమీర
రమణియ్యమకుటతా ♦ రాహారవజ్రాల
పతకకంఠాభర ♦ ప్రిజ్వరిల్ల
గీ॥ తెలియనొకసపేదారంగు ♦ తేజినెక్కి
హాయలుమీరంగ వేంచేసె ♦ సయలువెడలి॥ భూరి॥ 58
సీ॥ జర్దుజర్దంభారి ♦ ఝూలరుతళతళల్
మింటికిసమముగా ♦ నంటుకొనియె
హాథీలపై మంచి ♦ యేతీలతళతళల్
నానాముఖంబులు ♦ నడితికొనియె
చామీకరోజ్వల ♦ ఛత్రింబుతళతళల్
దినకరప్రిభలతో ♦ దీటుకొనియె
కరమొప్పమిగులదే ♦ వరవారితళతళల్
మూడులోకంబులు ♦ ముసురుకొనియె
గీ॥ నీదుదాలతుజరబును ♦ నీదునీటు
నీదుహాయలెన్న గలఁడెతి ♦ నేతుత్రైన॥ భూరి॥ 59
సీ॥ ఘాడాసవార్లు సీ ♦ తోడబాజులురాగ
హాథీలవారుజో ♦ హారుసేయ
సారట్లపై భారి ♦ సర్దార్లుజూపట్ట
రథములుదోలు సా ♦ రథులుమీర

తల్వార్లపుష్పాసుల్ ♦ తఱుచుగా రాలంగ
వేలశిపాయీలు ♦ వెంటనడువ
భేరిభాంకరణంబు ♦ పెం పెంయనిమ్రోయ
నౌబతుధ్వనులు చె ♦ న్నొందమెరయ
గీ॥ దండు వెడలంగ నీఘాటిఁ ♦ దల్పవశమె
బ్రహ్మరుద్రాదిదేవతా ♦ ప్రభులకైన॥ భూరి॥ 60
సీ॥ తళతళతళుకు ను ♦ ద్ధతిజిలేబఖుర్లు
డాల్చుయరబ్బీల ♦ తతిచెలంగ
నౌకునౌకులనాగ ♦ సక్కునిగారింపు
టవరంపుమంచి ప ♦ తాణిగుంపు
గొడిదంపుమట్టెచ ♦ ల్లడమొప్పబిగియింపు
గుఱిసేయునచ్చవెరి ♦ గోలగుంపు
సురఖునీలసఫేదు ♦ సొంపైన రంగుల
వాజిలనెక్కి స ♦ వార్లగుంపు
గీ॥ డాలుతల్వార్లనొడ్డి ల ♦ డాయిసేయు
జట్టునీమూకఢాకతో ♦ సాటిగలరె॥ భూరి॥ 61
సీ॥ బారూదుగోలిపి ♦ తారాజజాయీలు
కంచుఫిరంగులు ♦ కదసిరాగ
చికిలిచేతళుకులు ♦ జీరలుబారిన
సంగితేల్వార్లు పె ♦ సంగులాడ
ఘనమైనసొగసు తీ ♦ ర్కమతడవాలీల
పౌంజుయిరుగడల బరా ♦ బరులుచేయ

పై డితీగెలయింటె ♦ బల్లెంబుజమదండ
రాజవర్గముకతా ♦ రాలుదీర
గీ॥ జాదు చలోయంచు ముందర ♦ చోబుదార్లు
కూతవెడలంగ వచ్చునీ నీ ♦ ఖ్యాతిదలంతు॥ భూరి॥ 62
సీ॥ రంగైన బర్మహ ♦ ర్మ్యంబులోకొలువు కూ
టంబులో నీదివ్య ♦ తావులరయ
ఘనమైన బేషుబం ♦ గ్లాకచేహారిలో
లాయగ మూషాలు ♦ జేయువారు
పల్కుషా మతులలో ♦ బలసిపసాణీలు
వంగిసలాము లో ♦ సంగువారు
మేలైన మహలాతు ♦ వేలుబల్ సర్దార్లు
యంతొఅదబు బజా ♦ యించువారు
గీ॥ గొప్పగాసర్కార్లు ♦ గుత్తజేసిన పరిభుల్
సరసజబాబులు ♦ సల్పువారు
జుల్మిచేసినవారల ♦ బల్మిమాన్పి
పరిజలబోషించుటకు జగ ♦ త్ప్రభుండవీవె॥ భూరి॥ 63
సీ॥ జృంభించి దర్బారు ♦ జేయునీవఖ్తులో
నదలినసాహులయే ♦ మనినుతింతు
అదబు బజాయించి ♦ యాదాబుబందగి
గావించు సుజనుల ♦ గౌరవించి
శరములు ముకుళించి ♦ కదసికదంబోసి
జేయుసజ్జనులను ♦ హాయిజేసి

నిలిచి కుర్నిషుజేసి ♦ నిర్విణ్ణులయ్యున్న
యాజిజీపరులను ♦ నాదరించి
గీ॥ అవరు గురుబాగరీబుల ♦ నమలుజేసి
మించియున్నావు నిన్నాత్మ ♦ నెంచఁదరమె॥ భూరి॥ 64
సీ॥ దర్బారు దౌలతు ♦ దలఁప నశక్యంబు
యాజిజీగాంస్లు స ♦ ట్లమలుగాంట్రు
నీమంబుగలవాంస్లు ♦ నియతియు గలవాంస్లు
గాంభీరగాంస్లు ని ♦ గర్విగాంస్లు
నీస్విస్తుబస్తాస్తు ♦ నిత్యంబుగలవాంస్లు
నామదారష్తుల ♦ నమరువాంస్లు
మారూజు జేసేటి ♦ మసలతుగలవాంస్లు
మిసలతు యెరిగిన ♦ మేటిగాంస్లు
గీ॥ వేషభాషలగలవాంస్లు ♦ విద్యగాంస్లు
మించిమీాహుకుమ్ము శిరసా వ ♦ హించినారు॥ భూరి॥ 65
సీ॥ పాకుబపాకు పి ♦ పానిపై లిఖియించు
ప్రథమ పుత్త్రికునీకు ♦ బ్రిహ్మగాఁగ
ఆవకుమాషకు ♦ యిషకు బేషకుజేయు కు
మారుంఘనీ కు ♦ మారుంఘుగాగ
జంగుజదల్ ఖాను ♦ జంగిఖజానొషు
కడుతపసినీకు పో ♦ తరుఘుఁగాఁగ
షౌకుదవ్వులతు జే ♦ వకుజేయుహ్రోజు
భార్గవి నీముద్దు ♦ భార్యగాగ

గీ॥ లాహిరీ యయ్యెనీదుసురా ♦ లాదుమహిమ
యునఘ నీతో బరాబరు ♦ లధికులేరి॥ భూరి॥ 66

సీ॥ గుల్తోవుగావించి ♦ క్రోలిభృంగముజేసి
బారూతు పుష్పాడి ♦ బారుజేసి
మొగలిరేకులబాకు ♦ మొలకట్టులోనుంచి
కమలనాళంబుతీ ♦ ర్కమరజేసి
పంచరంగులచిల్క ♦ పౌంజులుగావించి
గోరంకవెలగోల ♦ గుంపుఁగూర్చి
పంచువెన్నెలడేర ♦ బాగుగావేయించి
దండిసమీరు సర ♦ దారికట్టి

గీ॥ విరహజనములనే పఁగ ♦ వెడలెనార
నీదుబిడ్డకుమారుంచు ♦ నిబ్బరముగ॥ భూరి॥ 67

—* ధ్యానపు పద్యములు. *—

సీ॥ తధిమికితధిమిక్ ♦ తహాతోధిమ్మని
పటునటధ్వనులు బెం ♦ పలరుచుండ
ధిమిక్టకిటకిట ♦ ధిమ్మితోధిమ్మని
చేతులఁదాళంబు ♦ చెలఁగుచుండ
తుత్తురుతుత్తురు ♦ తుతురుతూతోయని
వేణునాదంబులు ♦ వెల్లివిరియ
జంఝుముకు జంఝుముకు ♦ ఝుముకుజంఝుమ్మని
మొలకట్టుఁగజ్జలు ♦ మ్రోయుచుండ

గీ॥ చెలఁగియేప్రొద్దుదేవకీ ♦ లలనకడను
నామదువుకృష్ణ నాకడ ♦ నాడవేమి॥ భూరి॥ 68

సీ॥ వటుఁడవై బలిచక్రి ♦ వర్తిశిక్షమునుంచు
పాదంబులతనెంత ♦ భాగ్యకరుఁడొ
మునిపత్ని శాప వి ♦ ముక్తిఁజేసెనుయంఘ్రు
లామాల్యమెంత మ ♦ హాత్మ్యరాలొ
గోపాంగనాళుచ ♦ స్థాపితమయ్యె పా
దములువారెంతటి ♦ ధన్యమతులొ
శివిగాగంగపు ♦ ట్టెనుసీదుపదమున
భువిగంగతానెంత ♦ పుణ్యమతియొ
గీ॥ పావనంబైరి నీపాద ♦ పద్మములను
సట్టిపాదద్వయంబు నా ♦ యాత్మనిల్పు॥ భూరి॥ 69
సీ॥ హాలికులిశాదిరే ♦ ఖలమించు నీపాద
మాశ్రితాభీష్టదం ♦ బగుచుఁ జెలఁగు
మణిమూపురోజ్వల ♦ మయమై నీపాద
కమలమార్యులకును ♦ ప్రమదమొసఁగు
తప్తకాంచనభాతిఁ ♦ దనరునీపాదముల్
సుజనపయోబ్ధియై ♦ సొబగుమీరు
తరుణార్కనిభకాంతిఁ ♦ బరగునీపాదంబు
లార్తార్తి హారణమై ♦ యతిశయిల్లు
గీ॥ సట్టి సుకృతంబులిచ్చునీ ♦ యంఘ్రులిపుడు
దెమ్ముఠారమ్మయభయమ్ము ♦ నిమ్ముతెమ్ము॥ భూరి॥ 70
సీ॥ పాలుపొందమంకెన ♦ పూలకాంతులతీరు
మృదుపల్లవంబుల ♦ మిసిమితీరు

పవడంపుఁదీఁగెల ♦ బలురక్తిగలతీరు
సరయఁగనెఱ్ఱదా ♦ మరలతీరు
సింధురించెడిమంచి ♦ సింధూరములతీరు
కలితసంధ్యారాగ ♦ కాంతితీరు
బాగైన ఘనకుసుం ♦ బాపుష్పములతీరు
రంగైన కెంపుల ♦ రంగుతీరు
గీ॥ యగణితంబైన నీదివ్య ♦ యంఘ్రియుగము
నాదుహృత్కంజ మధ్యంబు ♦ పాదుజేయు॥ భూరి॥ 71
సీ॥ ఏమణిఛాయలో ♦ యేమృదుచందమొ
యేమకరందమొ ♦ యెఱుఁగరాదు
యేనవకంబులో ♦ యేభాగ్యరేఖలో
యేపల్లవంబులో ♦ యెఱుఁగరాదు
యేతళుకుబెళుకులో ♦ యేసారసంబులో
యేచక్కఁదనములో ♦ యెఱుఁగరాదు
యేరుచిస్థాయియో ♦ యేమిసుగంధమో
యేవర్ణకలితమో ♦ యెఱుఁగరాదుఁ
గీ॥ అధరపాదంబు లాకన్ను ♦ లాశరీర
మెట్టిదోనీమహాకృతి ♦ నిటులజూపు॥ భూరి॥ 72
సీ॥ శిలఁదానుతెప్పించి ♦ శిలరూపుగావించి
పూజించువానికి ♦ పుణ్యమంట
తామ్రంబుఁదెప్పించి ♦ తామ్రరూపముజేసి
పూజించువానికి ♦ పుణ్యమంట

మృత్తికఁదెప్పించి ♦ మృదూపముగఁజేసి
పూజించువానికి ♦ పుణ్యమంద్రు
దారువఁదెప్పించి ♦ దారురూపముఁజేసి
పూజించువానికి ♦ పుణ్యమంద్రు
గీ॥ పుణ్యతీర్థంబులేగితే ♦ పుణ్యమంద్రు
స్వామినేనేమియునునేర ♦ సంస్తుతింతు॥ భూరి॥ 73

సీ॥ తామ్రమృణ్మయ శిలా ♦ దారురూపులుజేసి
పూజింపుచున్నట్టి ♦ పుణ్యమతుల
భూస్వర్ణగోగృహా ♦ భూరిసాలగ్రామ
యన్నదానంబిచ్చు ♦ యార్యపరుల
సంధ్యాతపోవృత ♦ సత్యశౌచాచార
నీమంబుసల్పెడు ♦ నియతిపరుల
గంగగయాది సం ♦ గతనదీనదములు
దివ్యయాత్రలఁబోవు ♦ ధీరమతుల
గీ॥ యజ్ఞయాగాది వాజపే ♦ యాజికములు
క్రతువులొనరించు యాపుణ్య ♦ ఘనులఁదలఁతు॥ భూరి॥ 74

సీ॥ నీధ్యానమేకదా ♦ యధ్యాత్మపఠనంబు
నీధ్యానమేకదా ♦ నిత్యపదవి
నీధ్యానమేకదా ♦ నిరతాన్నదానంబు
నీధ్యానమేకదా ♦ నిఖిలతపము
నీధ్యానమేకదా ♦ నిత్యసత్కార్యంబు
నీధ్యానమేకదా నిత్యజపము

నీధ్యానమేకదా ♦ నిత్యకళ్యాణంబు
నీధ్యానమేకదా ♦ నిత్యముక్తి
గీ॥ అట్టినీధ్యానమనిశంబు ♦ గట్టిగాను
బట్టిహృదయంబులోపల ♦ గట్టివైతు॥ భూరి॥ 75

సీ॥ నారాయణునిదివ్య ♦ నామసమీరుచే
బారవేఘోరాఘ ♦ వారిదములు
సంకర్షణునినామ ♦ సంకీర్తనాగ్నిచే
గాలవేదారిద్ర్య ♦ కాననములు
దామోదరునినామ ♦ దంభోళిధారచే
గూలవేప్రారబ్ధ ♦ కుంజరములు
దైత్యారినామ సం ♦ తతబడబాగ్నిచేఁ
గాగవేబహుదుఃఖ ♦ సాగరములు
గీ॥ రామనామాబ్జహితునిచే ♦ రాగసంప
అఘమువాయదె నీయందు ♦ నలరమనము॥ భూరి॥ 76

సీ॥ ప్రారబ్ధసంచిత ♦ భవరోగములద్రుంప
రామనామంబె కా ♦ రామచంద్ర
దుస్స్వప్ననాశంబు ♦ దుఃఖోపశమనంబు
రామనామంబె కా ♦ రామచంద్ర
భయపడ్డచోట ని ♦ ర్భయముగాఁజేయంగ
రామనామంబె కా ♦ రామచంద్ర
దురితాబ్ధిగడపి ని ♦ ర్దోషినిగాఁజేయ
రామనామంబె కా ♦ రామచంద్ర

గీ॥ అట్టిరామసుధారసం ♦ బబ్బెనాకు
జుట్టెదనునాదుతృష్ణదీర ♦ బొట్టనిండ॥ భూరి॥ 77

సీ॥ వుడమీశుసత్కథల్ ♦ నుడువనిఘూజిహ్వ
జిహ్వగాదదికొండ ♦ చిలువగాని
పరమాత్మచారిత్రి ♦ పఠనజేయనినోరు
నోరుగాదదిపెద్ద ♦ నుయ్యిగాని
మురవైరికిని మ్రొక్క ♦ మ్రొక్కనియాశిరము
శిరముగాదదికుండ ♦ చిప్పగాని
సురరక్షకుని చూపు ♦ చూడనియాకంన్లు
కంన్లుగావవిబండి ♦ కంన్లుగాని

గీ॥ గరుడగమనునినంటని ♦ నరునికరము
కరముగాదది యొకబార ♦ కాణిగాని॥ భూ॥ 78

* దశావతారాలు *

సీ॥ వేధనిందించునా ♦ వేళసోమకుడను
దానవుచెలరేగి ♦ ధాతకడను
ఆమ్నాయములుగొని ♦ యంబుధిలోడాఁగ
వానివెంటనేనేగి ♦ వార్ధిఁజొచ్చి
మీనంబువై శత్రు ♦ మెడఁబట్టుకొనిదుంచి
వేదముల్గొనివచ్చి ♦ వేధకొసఁగి
సప్తసాగరములు ♦ జలములుయేకార్ణ
వమ్ముగానుండ స ♦ వ్వటమహీంరు

గీ॥ హంబుపై నొకపత్రి త ♦ ల్పంబునుండి
మరియుస ప్తర్షిగణముల ♦ మనిచితౌర॥ భూరి॥ 79

సీ॥ అమృతంబుకై సుర ♦ లసురలుబెనగొని
క్షీరాబ్ధిదరువను ♦ స్థిరులుగాఁగ
గడలిమందరగిరి ♦ కవ్వమైదనరార
దర్వీకరుఁడు తరి ♦ త్రాడుగాఁగ
నిరుగడ దర్చగా ♦ దెరలెదః కరివరుల్
తాలాధి పతితహా ♦ తహాలుగాఁగఁ
గొండమున్గగకుదురు ♦ కూర్మంబవై నిల్పి
సురలకు సమృతంబు ♦ చూరఁబుచ్చి
గీ॥ దనుజులందఱు దున్మాడి ♦ తగసురాధి
పతులఁగాచిన మోహాన ♦ సతివసంగ॥ భూరి॥ 80
సీ॥ కనకాక్షుఁడేపున ♦ గర్వాంధుఁడై వచ్చి
వసుధచుట్టుకవాఁడు ♦ వనధిదూర
వరహంబవై కూడ ♦ నరిగిగురుధ్వనుల్
సేయుచువైరుని ♦ చిక్కఁబట్టి
కఱకు కోరలనోడి ♦ దరగిదక్షిణమున
దక్షిణదంష్ట్రను ♦ ధరనుయెత్తి
పృథివినెప్పటిభంగి ♦ బెంపొందఁజేసిన
క్రోడంబవనిచాల ♦ గురుతుమీర
గీ॥ సకల త్రిదశులువేడనా ♦ సమయమందు
శాంతమూర్తుండవై తివి ♦ శాంతితోడ॥ భూరి॥ 81
సీ॥ కనకకశిపుఁడు తన ♦ తనయుని బాధించి
కంబము నరచేత ♦ కడఁగివేసి

యింద్రైనజూఘ్నరో ♦ విందునిడింభక
యమనాకుణంబునీ ♦ వందులోప
పరిశయానలాకాల ♦ భైరవభంగిని
పెట పెటధ్వనులుఁ బెం ♦ పెసఁగనుద్భ
వించివైరుని కబ ♦ ళించి రక్తముద్రావి
పల్లాదుమిగుల నా ♦ హ్లాదుజేసి
గీ॥ నట్టినరసింహమూర్తి నా ♦ యాత్మలోన
దలఁతురెబప్ర్పాణముగను సం ♦ తతముడగతి॥ భూరి॥ 82
సీ॥ బలిరక్కసునిచేత ♦ బాధలు పడలేక
నిర్జరుల్ మిక్కిలి ♦ నిన్ను వేడ
కపటపటుండవై ♦ కటిసూత్రికాపీన
ఛత్రి దండముచేత ♦ చెలఁగిబూని
బలిజన్నమునకేగి ♦ భవతిభిక్షాందేహి
యనుచు మూడడుగులు ♦ యవనివేడి
యొక పాదమునభువి ♦ నొక పాదము దివి
నొకపాదమునబలి ♦ నొప్పశిరము
గీ॥ దొక్కిపాతాళమును నుండ ♦ ద్రోయఁబరగు
నట్టి వామనమూర్తి నా ♦ యాత్మదలఁతు॥ భూరి॥ 83
సీ॥ హైహయులను వారు ♦ నవనీశపుత్త్రులు
జమదగ్నిఁజంపగా ♦ చలముబూని
ముయ్యేడుమారులు ♦ కయ్యంబు గావించి
నిక్షత్రముగఁజేయ ♦ నిగ్రహించి

కార్తవీర్యునివేయు ♦ కరములు చెండాడి
వసుధీశులను నెల్ల ♦ వసుధఁ గూల్చి
నెత్తురునదులుగా ♦ నిగుడించి మరిపితృ
తర్పణంబులచేతఁ ♦ దనియఁజేసి
గీ॥ తౌరసీవంటిశూరులు ♦ యవనిగలరె
పరగభార్గవరామ ని ♦ స్భృత్తిదలఁతు॥ భూరి॥ 84
సీ॥ మొదట తాటకద్రుంచి ♦ మునిజన్నమున కేగి
హరువిల్లు నడిమికి ♦ విఱుగఁజేసి
జనకజఁబెండ్లాడి ♦ సరగునఁబోవుచో
పరశురాముని నాజి ♦ భంగపరచి
తండ్రియాజ్ఞనుగొని ♦ తాపసివేషముఁబూని
సీతనుగోల్పోయి ♦ శీఘ్రముగను
రావణుఁబరిమార్చి ♦ రాక్షసావళిద్రుంచి
సీతతో పుష్పకా ♦ సీనుఁడౌచు
గీ॥ మగుడి నయోధ్యకేతెంచి ♦ మనుజవరుల
దయనుగాంచిన శ్రీరామ ♦ దనుజమదన॥ భూరి॥ 85
సీ॥ బలరామ మూర్తివై ♦ ప్రిపలు ధేనుక ముష్టి
కాసురబృందముల్ ♦ కడఁగిదునిమి
కాళింది భేదించి ♦ కరిపురి పెకలింప
గమకించితివి నీదు ♦ గరిమ మెఱయ
నిజ భుజ శక్తిచే ♦ నికషాత్మజుల ద్రుంచి
ప్రిజల మన్నింపవె ♦ ప్రౌఢశక్తి

కలుషాత్మకులబట్టి ♦ ఖండించి ధర్మముల్
పెంపుసొంపమర న ♦ హింపఁజేసి
గీ॥ పట్టి నీదు చరిత్రముల్ ♦ నవనిలోన
యగణితంబయ్యె బలరామ ♦ యఘువిరామ॥ భూరి॥ 86
సీ॥ త్రిపురదానవ మూక ♦ త్రి దశులుబాధించి
విపుల గోర్కులమున ♦ వెళ్లఁదరుమ
యాబాధ గోర్వక ♦ యాది నారాయణ
కానవేఁగుబివారు ♦ ఘనత వేడఁ
గోరూప మైనీరు ♦ క్రోలియాదనుజులఁ
బరిమార్చ శితికంఠు ♦ కరముసందు
శరరూప మైవేగ ♦ పురములు దున్మాడి
సురముని గంధర్వ ♦ సుజనహితుల
గీ॥ దయనుగాచిన బుద్ధాన ♦ తారనిన్ను
బొగడ శక్యంబె ♦ బ్రహ్మాది మునులకైన॥ భూరి॥ 87
సీ॥ కలియుగంబున మర్త్య ♦ గర్వులు చెడుగులు
తులువలు పలువలు ♦ తుచ్ఛమతులు
అర్థాభి లాషులు ♦ నన్యాయవంతులు
మూర్ఖులు ద్రోహులు ♦ మూఢమతులు
క్రోధులు దుడుకులు ♦ గుణహీనవంతులు
పలుచఁ బల్కులు పల్కు ♦ పాపమతులు
దుర్గుణవంతులు ♦ దురితాన్వితాత్ములు
నన్యకాంతలఁగోరు ♦ యల్పమతులు

గీ॥ యట్టి జనులను దండించి ♦ గుట్టుఁదెలిసి
కలికివై యేమిసేయంగ ♦ గలవొకాని॥ భూరి॥ 88

సీ॥ అంతర్బహిస్సుల ♦ నంతరాత్ముఁడవని
పల్కులు వింటి ద్రా ♦ బల్కులందు
తృణపిపీలికలందు ♦ దిరుగుచునుందువు
యీడలేవని నేడ ♦ నెంచనౌను
వరనూట యెన్మిద ♦ తిరుపతులందున
నిత్యకైంకర్యంబు ♦ నెరపుటేమి
యేభోగములు లేక ♦ యేర్పడసీ పేడ
వర్తించుచున్ననీ ♦ వాంఛయేమి

గీ॥ సాటవేల్పుల రీతిని ♦ దీటుమోసి
యుండకను పేదతికముగ ♦ నుండుటేమి॥ భూరి॥ 89

సీ॥ యేజాతివాఁడవో ♦ యేరూపువాఁడవో
యేబుద్ధివాఁడవో ♦ యెఱుఁగరాదు
తల్లి దండ్రులు తాత ♦ తనయులు యెవ్వరో
తలపఁగ నన్నలు ♦ దమ్ములెవరు
యేవూరు యేపల్లె ♦ యేదారివాఁడవో
యెట్టివారలు నిన్ను ♦ యెఱుఁగలేరు
సాకారమని నిర్గు ♦ ణాకారమని యవ
తారమూర్తివియని ♦ ధన్యులెల్లఁ

గీ॥ జెప్పఁగా వింటి నీ రూపు ♦ చొప్పెఱుంగ
నెట్టివాడవు నీవని ♦ యెన్న దరమె॥ భూరి॥ 90

సీ॥ ప్రహ్లాద నారద ♦ బలి గుహ శుక శౌన
కాదులు తగు కాను ♦ కంపినారొ
కరి పరాశర భీష్మ ♦ ఖట్వాంగదాదులు
బంధుత్వములచేత ♦ బంపినారొ
హను మాంబరీష రు ♦ క్మాంగద వాల్మీక
ఘనులు లంచంబుల ♦ గలిపినారొ
పాంచాలి ఫల్గుణ ♦ భాస్కరసూను వి
భీషణుల్ తగుసరి ♦ బెట్టినారొ
గీ॥ వారియెడ గల్గు దాక్షిణ్య ♦ దారి జూపు
నేను నన్యుండనా నీకు ♦ నిర్మలాత్మ॥ భూరి॥ 91
సీ॥ కరిరాజు మొరవిని ♦ గ్రక్కున పరుగెత్తు
మకరిందు ద్రుంచిన ♦ మహిమ లెన్న
పాంచాలి భంగంబు ♦ బయలుగాకుండఁగా
మన్నించునట్టి నీ ♦ మహిమ లెన్నఁ
బంచపాండవు లరి ♦ భంజనులై యున్న
గాచి రక్షించిన ♦ ఘనత లెన్న
గాళీయ ఫణములఁ ♦ దూలించి నీ నాట్య
సరణి జూపిన పాద ♦ సౌఖ్య మెన్న
గీ॥ దరమె త్రైలోక్య పూజ్య సుం ♦ దర స్వరూప
పరమపావన గోవింద ♦ భవవిదూర॥ భూరి॥ 92
సీ॥ శంకరనుత పాద ♦ పంకజాసనవంద్య
దేవకీ వసుదేవ ♦ దేవుఁడనుచు

హరి హరి సుతురక్షు ♦ ణార్చితామర రాజ
రాజీవనేత్ర శ్రీ ♦ రంగయనుచు
హరిమధ్య నీ తజ ♦ హరి హరి సన్నుత
హరిణాంక వక్త్ర మ ♦ హాత్మ యనుచు
జాతరూపాంబర ♦ జానకీహృదయేశ
వాసనాతీత వి ♦ లాస యనుచు
గీ॥ నెంతవేడిన నను గావ ♦ వేమి రామ
పంత ముంచుకొని దాసుల ♦ పట్ల నీకు॥ భూరి॥ 93
సీ॥ దేవకి చనుబాలు ♦ డ్రావుచు కొండంత
బరువుజూపిన మహా ♦ బలుఁడ వీవె
పాలు దొంగిల బోవ ♦ రోల బంధించిన
మద్దులు గూల్చు ప్ర ♦ బుద్ధు వీవె
మట్టి దినంగను ♦ గొట్టిన జననికి
జగములు జూపు స ♦ జ్జనుఁడ వీవె
పూతకి పాల్ద్రావి ♦ ఘాత గావించిన
నేత మహా పరి ♦ జ్ఞాత వీవె
గీ॥ శకట దైత్యుని గూల్చిన ♦ శౌరి వీవె
భక్తజనపాల సంతోష ♦ కరుఁడ వీవె॥ భూరి॥ 94
సీ॥ కమనీయ కంకణ ♦ కలిత హస్తమువాఁడు
అరవింద నిభవీక్ష ♦ లమరువాఁడు
దర్పకకోటి సొం ♦ దర్యంబు గల వాఁడు
అరచందురుని నుదు ♦ రమరు వాఁడు

కాంచనరత్న సం ◆ ఘటిత మకుటము వాఁడు
మేచక వర్ణంబు ◆ మేనివాఁడు
శిఖిపించజాలంబు ◆ శిఖను జుట్టినవాఁడు
మాయావిరాడూప ◆ మహిమవాఁడు
గీ॥ విష్ణు ప్రభవిష్ణు స ◆ హిష్ణు కృష్ణు
నాదుకన్నులఁజూపట్టి ◆ సన్నుఁబ్రోవు॥ భూరి॥ 95

సీ॥ కరిరాజుమకరిచే ◆ కడుడస్సి శోషయింప
వేజని పగమాన్పి ◆ వేయలేదె
ద్రుపదనకన్యక శోక ◆ దెమ్మని కురురాజు
విడువబంపిననా [illegible] ◆ నుడువలేదె
అపరాధములుజేసి ◆ యపరాధిననివేడ
కాకాసురేంద్రుని ◆ గాఁచలేదె
ప్రహ్లాదు మొరవిని ◆ పగతుజంపగఁబూని
యుక్కు కంభమునందు ◆ యుండలేదె
గీ॥ నాదు మొరయేల చెవులకు ◆ నాటదాయె
కరుణజూడవునాదు దు ◆ ష్కర్మమటర॥ భూరి॥ 96

సీ॥ పనస జంబూద్రాక్ష ◆ ఫలరసంబునకన్న
రామచింతనసుధా ◆ రసముతీపి
ఖర్జూరనారంగ ◆ కదళిఫలములకన్న
రామచింతనసుధా ◆ రసముతీపి
నారికేళామృత ◆ సారంబుకన్నను
రామచింతనసుధా ◆ రసముతీపి

చెఱుకుపందార చ ♦ క్కెరజుంట తెరకన్న
రామచింతనసుధా ♦ రసముతీపి
గీ॥ అట్టి రామసుధారసం ♦ బబ్బెనాకు
జుఱ్ఱెదనునాదు క్షుధదీర ♦ బొట్టనిండ॥ భూరి॥ 97
సీ॥ నారాయణాయని ♦ నాలుకవచియింప
దురితసంఘంబులు ♦ దొలఁగిపోను
వాసుదేవస్మరణ ♦ వదలకచేసిన
దుర్భరరోగంబు ♦ తునియలౌను
గోవిందనామంబు ♦ గొనియాడినంతట
పైశాచ జాలంబు ♦ పారిపోను
మాధవస్మరణంబు ♦ మరువకజేసిన
ఘనదుఃఖజాలంబు ♦ గరిగిపోను
గీ॥ అట్టినామంబు నరులార ♦ యనుదినంబు
దవిలిభజియించుడీ మేలు ♦ దనరుగాక॥ భూరి॥ 98
సీ॥ తామసవృత్తిచే ♦ తాజేయుపాపంబు
రామమంత్రౌషధ ♦ రాజినడఁగు
మెఱిఁగి మెఱుఁగక తాను ♦ యేమెగ్గుచేసిన
రామమంత్రౌషధ ♦ రాజినడఁగు
మించినతాపూర్వ ♦ సంచితార్ధఫలంబు
రామమంత్రౌషధ ♦ రాజినడఁగు
కదలని సంసార ♦ ఘనతమఃపటలంబు
రామమంత్రౌషధ ♦ రాజినడఁగు

గీ॥ తలఁపనరులార రామమం ♦ త్రౌషధంబు
సేవసేయుడి యేప్రొద్దు ♦ చిత్తశుద్ధి॥ భూరి॥ 99

సీ॥ హాకృష్ణ హారామ ♦ హాయచ్యుతాయని
యెంతవేడినబలుక ♦ వేమిసేతు
హాదేవ హాదేవ ♦ హాపరాత్పరయని
యెంతవేడిన బలుక ♦ వేమిసేతు
హాముదాసురహంత ♦ హారాక్షసాంతక
యెంతవేడిన బలుక ♦ వేమిసేతు
హాధరాంచిత చక్రి ♦ హాపుండరీకాక్ష
యెంతవేడినబలుక ♦ వేమిసేతు

గీ॥ పంతమేలరనీకిసు ♦ మంతయైన
జాలిలేదాయె నేనేమి ♦ నల్పగలను॥ భూరి॥ 100

సీ॥ రామచింతనసుధా ♦ రసముఁగ్రోలినగాని
షట్చతుర్వుల పోరు ♦ సమసిపోదు
రామచింతన సుధా ♦ రసముఁగ్రోలినగాని
యింద్రియపంచకం ♦ బేపుపోదు
రామచింతన సుధా ♦ రసముఁగ్రోలినగాని
వాసనత్రయముల ♦ వాంఛపోదు
రామచింతన సుధా ♦ రసముఁగ్రోలినగాని
యీషణత్రయముల ♦ యిచ్చబోదు

గీ॥ రామనామంబు నరులార ♦ రమ్యముగను
యెడయకనుగ్రోలి ముక్తిని ♦ బడయమేలు॥ భూరి॥ 101

* తత్త్వప్రశంస *

సీ॥ జ్ఞాతృమనోబుద్ధి ♦ ఘనచిత్తహంకార
మాకాశసంబంధ ♦ మయ్యెచుండ
కమనసమానోదాన ♦ గరిమవ్యానాపాన
ప్రాణముల్ వాయు సం ♦ బంధమయ్యె
శ్రోత్రంబుత్వక్చక్షు ♦ జిహ్వాలాఘ్రాణము
లగ్నిసంబంధమై ♦ యవని వెలసె
శబ్దస్పర్శరూప ♦ సద్రసగంధంబు
లుదకతత్త్వంబులో ♦ నొప్పుచుండె
వాక్పాణిపాదముల్ ♦ పాయువుపస్థయు
భూమితత్త్వంబులై ♦ భువిని వెలసె
గీ॥ సమరనిరువదినైదు త ♦ త్త్వములసంగ
యొప్పుచుండును తత్త్వశా ♦ స్త్రోక్తముగను॥ భూరి॥ 102
సీ॥ జ్ఞాతృసమానముల్ ♦ శ్రోత్రశబ్దమువాక్కు
లసఁగవిశుద్ధంబు ♦ ఘనతఁగాంచు
మనము దానంబును ♦ మరిత్వక్కుస్పర్శయు
పాణియనాహత ♦ స్థానమొరయ
బుద్ధిచక్షురావ్యాన ♦ ములురూపపాదముల్
మణిపూరకస్థాన ♦ మహినిగాంచు
చిత్తమపానంబు ♦ జిహ్వారసోపస్థ
లరయస్వాధిష్ఠాన ♦ మనఁగఁదనరు
గీ॥ కలితహంకార ప్రాణముల్ ♦ గ్రహణగంధ
వాయు వాధారమని యండ్రు ♦ ప్రాజ్ఞులెల్ల॥ భూరి॥ 103

సీ॥ మూటిమూటిని వీడి ♦ మూటియందులనుండి
మూటనేకముజేసి ♦ సూటిడాసి
ఐదారువిడనాడి ♦ యైనభావముదీసి
యైదైదుసంగతు ♦ లంటజూచి
ఆరుగుర్తెఱిగియు ♦ నావలెన్మిదిశేసి
పంచవింశ గుణైక్య ♦ ఫణితిజేయు
నతఁడు క్షేత్రజ్ఞుండు ♦ నతఁడు సుజ్ఞానియు
నతఁడు వేదాంతియు ♦ నతఁడు సార్వ
గీ॥ కాలములయందు నున్మత్తు ♦ కరిణినుండి
బ్రహ్మమును గాంచు నేపొద్దు ♦ బ్రహ్మవేత్త॥భూరి॥ 104
సీ॥ అంఘ్రిద్వయంబును ♦ నవనిపై గీలించి
హస్తద్వయము మింట ♦ నమరనిల్పి
పంచమారుతముల ♦ పదములు బంధించి
పంచేంద్రియంబులఁ ♦ బారదోలి
నాసాగ్ర దృష్టియు ♦ నయమొప్పఁగావించి
యేకాగ్రచిత్తత ♦ యేర్పరించి
తన్ను తానెరిగిడి ♦ తత్వంబు మదిఁగూర్చి
పూర్ణసమాధి నిం ♦ పుగ చరించి
గీ॥ బ్రహ్మ పదమును నంటిన ♦ బ్రహ్మ తత్వ
పరుని కెందునకితర ప్ర ♦ పంచ సరణి॥ భూరి॥ 105
సీ॥ హుంకారమనెడు న ♦ హంకారమునబట్టి
కలుకు గోష్ఠంబ్లచే ♦ నలుకరాదె

మచ్చరంబున బట్టి ♦ విచ్చుకత్తులచేత
నడిమికిరెంపుగా ♦ నఱుకరాదె
మదమును జేపట్టి ♦ మర్యాద కాదని
చికిలి కత్తినిబూని ♦ చీల్చరాదె
కొడవలి చేఁబూని ♦ క్రోధకామంబుల
గుఱుతుగా నాలుకఁ ♦ గోయరాదె
గీ॥ న్యాయమున లోభమును చెక్కు ♦ జేయరాదె
మోహమున పెల్లు పెల్లుగా ♦ మోదరాదె॥ భూరి॥ 106
సీ॥ సోహంబనేటిబల్ ♦ సొగసు గొడ్డలిబూని
యహమనే కఠినంపు ♦ యడవినఱకి
బయలుగాఁ గావించి ♦ పరమాత్మ నూహించి
వెలి ప్రపంచముఁ బార ♦ విడచివెనుక
పూర్ణసమాధిలో ♦ బూసగ పున్నమచందు
రుని భాతి చిక్కొకల్ ♦ రూఢిగాంచ
శతకోటి కోటి భా ♦ స్కర కాంతితో చిన్మ
యానంద ఘనతతో సధిగమించి
గీ॥ యాదిమధ్యాంత శూన్యమై ♦ యతిశయిల్లు
సట్టినిర్గుణ మూర్తి నా ♦ యాత్మఁదలఁతు॥ భూరి॥ 107
సీ॥ లోఁజూపులోజూచి ♦ లోలోనదరువంగ
దారక బ్రహ్మ ప ♦ దంబు దొరకు
తారకబ్రహ్మ ప ♦ దంబబ్బు పిమ్మట
ముక్తికాంతారతి ♦ యుక్తమగును

ముక్తి కాంతారతి ♦ యుక్తమౌ పిమ్మట
నిర్గుణ బ్రహ్మమై ♦ నిలిచియుండు
నిర్గుణ బ్రహ్మమై ♦ నిలిచిన పిమ్మట
సర్వంబు దాసగ్రు ♦ నిర్వహించు
గీ॥ నట్టి యాత్మ స్వరూపంబు ♦ ననవరతము
బొసఁగ నిల్పియు నే ప్రార్థిస్తు ♦ ఘాజసేతు॥ భూరి॥ 10

సీ॥ విశ్వంబులో యజు ♦ శ్శాఖుఁడాప స్తంబ
సూత్రుండు కౌండిన్య ♦ గోత్రుఁడనఁగ
మాటూరివాస్తవ్యజు ♦ మహితవిస్ఫారుఁడు
నాగుంటపురిశాస్త్రి ♦ బాపుఁడనఁగ
వెలయు కృష్ణశర్మనామ ♦ విబుధసత్పుత్రుఁడై
బరఁగెను వెంకట ♦ ప్పయ్యనఁగ
విమలవిజ్ఞానంబు ♦ విస్తృతంబుగ కృష్ణ
నామాంకితంబుగ ♦ నయముగాఁగ
గీ॥ సీసపద్యశతాంశంబు ♦ జెప్పిసర్ప
ణంబుఁజేసెను మిగులనా ♦ ణెంబుగాఁగ
భూరిగుణజాల మాటూరి ♦ పురవిహేల
చన్న కేశవమునోలీల ♦ స్వర్ణచేల॥ 103

సంపూర్ణము.



భూరిగుణజాల శతకములో కఠినపదములకు అర్థము.



5. వివాహ=పక్షివాహనుడు, ఉపనయనుడు=త్రినేత్రుడు.

19. దశావతారములు.

20 గ్రుద్దు బిడ్డ=కృపిణి= అన్న=కృపాచార్యులు=రాజ=రాజు అయిన దుర్యోధనుడు=కొడుకు = లక్ష్మణుడు=కూల్చినవాని తండ్రి= అభిమన్యుడు తండ్రి అర్జునుడు=తమ్ముడు=నకులుడు=బావ=శ్రీకృష్ణమూర్తి తండ్రి నాకు.

ఆరుమోములవాని= కుమారస్వామి=మారుతల్లి=గంగ=తల్లి=లక్ష్మీదేవి తమ్ముడు=చంద్రుడు=యగు బావఅయిన శ్రీకృష్ణమూర్తితండ్రిమాకు. కొండాలములను చిక్కులబెట్టు జడదారి=నారదుడు = తండ్రి=బ్రహ్మ=తండ్రిఅయిన శ్రీకృష్ణమూర్తి తండ్రిమాకు=కొండాలు గల చెల్లెలి తపసి=శివుడు=తనయుడు=విఘ్నేశ్వరుడు = మారుతల్లి= గంగ= యొక్క తండ్రి శ్రీకృష్ణమూర్తి తండ్రి మాకు=ధవళముఖిపక్షివాహుడే తండ్రిమాకు=గరుడ వాహనుడే తండ్రి=ధాతృజనకాబ్జనాభుడే తండ్రి=బ్రహ్మయొక్క తండ్రి అయిన కృష్ణమూర్తి తండ్రిమాకు.

21 " సలిల, భవ, మిత్రి, ధూమకేతు=ఖవిప్కాదశాక్షరములు

22. షష్టకుజలరాశి సత్త్వంబుల్ఘీంచి=వాయువు బలముగల ఆంజనేయులు సముద్రమును దాటి=రేఁడవవాడేలు వీడుచేరి=ఏడవవాడు కుబేరుడు పట్నము లంక చేరి=ప్రథముడై=తూర్పు ఇంద్రుడు (పిల్లి) వేషముదాల్చి=అష్టమ రథపుత్రి వీక్షించి=ఎనిమిదవవాడు ఈశాన్యని రథమైన భూదేవి కొమార్తె సీతాదేవిని చూచి= నాలవమూల=నైరుతి అయిన రాక్షసులను=మూటికనిచి=దక్షిణమైన యమలోకమునకు పంపి=ప్రధమూరి...చి= అక్షయకుమారుని జంపి=కత్తురి...ల్చి= ఆ పట్టణము అగ్నిపాలుచేసి=వచ్చి నీ ముందర...నావు = ఆంజనేయులను కౌగిట జేర్చినావు.

28. ప్రథమ=భూదేవి=పుత్రిక=సీతాదేవి=పెండ్లాడినావు. ద్వయమణి... విందు=అపః నీకొమార్తె=మారుని...నందు=శివుని నెత్తిపైనిలిచినది= ప్రథమ తనూజను...యందు=పృథివి కొమార్తె సీతను అగ్నియందు స్వల్పకార్యము నిమిత్తము ంచినావు=భూరిచతుర్థుడు విందు=వాయువు

కుమారుడు హనుమంతుడు నీ బంటని విందు=కోతుల...నందు్రి= సుగ్రీవునితో కూడి నావని=అరయు నైదింట...నందు్రి=ఆకాశమునకు నీ పాదము అంటెను.

24. నవగ్రహములు (సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహు, కేతు)

25. మెరుపులు, ఫణిరాజు, పరమేష్ఠి, కవి, శూలి, నీలంబు, చంచలం, పన్నగం, లోకేశ, ఉశనా, శివుడు, నలుపు, మధ్యాక్షరంబులు చదవగా చన్నకేశవులు అవును

26 క...మ...ల...భ...వు.. రా...జ్ఞీ
క = ఉదకం, కమల = కమలము, భవు = ఉగ్రు, (శివుడు), కమలభవు = బ్రహ్మ, కమలభవురాజ్ఞి = భారతి, భవురాజ్ఞి = పార్వతి, కమల = పద్మాలయాదేవి (లక్ష్మి)

27 తమ్ములపగవాని=చంద్రుని, తలధరించినవాని=శివుని, వానిమిత్రుని జోడు=విష్ణు, వారిలో నొకచెయ్యి=గజేంద్రుడు, వానివైరిని=సుకరి వాడుయెవ్వడో=విష్ణు, నవ్వుకాన్పులజోడు=చంద్రుడు సూర్యుడు, గదలనిచెలిసుతు=భూదేవికొమారుడు నరకాసురుడు.

28 ద్విరదంబు=విఘుఖమై, దరంబు, శంఖము, సారసమ్ము=సరము, గగనంబు=నగంబు, పర్వతము, పన్నగంబులు=గన్నము, ఆకాశము,

29 గజభుక్=భుజగమై.

30. విరహువైరి=మన్మధుడు=అరి=శత్రుడు, (ఈశ్వరుడు) నందనుడు=కొమారుడగు విఘ్నేశ్వరుడు, తల్లి=గంగ సుతుడు=భీష్ముడు, దొర=దుర్యోధనుడు, తగినబంటు=కర్ణుడు, ఆబంటుతో లాన్న=అర్జుని కవచకుండలములు తీసుకున్నవాడు (దేవేంద్రుడు) కొమారుడు=అర్జునుడు, యాలి=ద్రౌపతి, సోదరి=సుభద్ర, తనయుడు=అభిమన్యుడు, తదుపరి అర్థంతేలనందున వదిలివెయ్యడమైనది

31. తమ్ములపగవాడు=చంద్రుని, తండ్రి=సముద్రుడు, డాగినవాడు=మైనాకుడు, సుతునకు=కొమారునకు, రాక్షసులకు పగవాడు కృష్ణుడు. అంగజాస్త్రోద్భవు=బ్రహ్మ, అల్లుడు=భీష్మాచార్యులు, అన్న=వ్యాసులు, పిన్నసుతు=చిన్నకొమారుడు (పాండురాజు) తనూజుల...

నీవే=పాండవులను బ్రోచినవాడు కృష్ణుడు.

33 దంటారు చేతులు=కుమారస్వామి, అతనిరూపు=[illegible], శీర్షంబు=ఏనుగతలకాయ, పగతు=సింహము, కోం... నీవే=సింహస్వరూపముగల, నరసింహస్వామి=[illegible] రిబ్బుల కాము=కుబేరుడు, పొందుకూడినవాడు= ఈశ్వరుడు, పొందు .....నీవె శివునితో సహవాసముచేసిన కృష్ణ నీవే, నగములకువైరి= దేవేంద్రుడు పగతులు [illegible] గతుపీవే= దేవతలకు పగవారికి నీవే పగవాడవే, పద్మములవైరి= చంద్రుడు, చంద్రునికిపగవాడు= రాహువు [illegible] వారికిపగవాడవు కృష్ణుడు.

32. ఆరు [illegible] మోములదొర = ఈశ్వరుడు [illegible] = మేరు [illegible] ఇల్లయివారు =దేవతలు ముఖముబోలు = తేత్రీజాలు, వారరౌతు = అర్జునుడు అల్లుడు= అభిమన్యుడు, [illegible] = దౌ[illegible], పేరటిసేన = ద్రుపదసేన, ఆసేనకధిపతియైనవాడు ద్రుపదుడు, వానిపట్టి [illegible] = ధృష్టద్యుమ్నుడు

34 [illegible] అల్లుని [illegible]=శివు [illegible] తిను [illegible]=శివుడు [illegible] ంగ, [illegible] వారి [illegible]=బ్రహ్మ [illegible] తడిజాను [illegible] ంట [illegible] డు=మన్మధుడు, [illegible] గిరము [illegible]=నారదుడు.

35. వేయుశిరంబులు [illegible] రెండు వేలు కన్నులుపెద్దవేల్పు [illegible]=విష్ణు, న [illegible] నంబులెనిమిది నాలుగుమోరలు రెండుకాస్తంబుల దండి [illegible]=బ్రహ్మ పంచవక్త్రంబులు [illegible] నేత్రాన్నులు ద్విభుజాండు=శివుడు, జంటారుకరముల జంట ముమ్మోముల ధీ[illegible] మిత్రిసి [illegible] డు=కుమారస్వామి, వేయు కన్నులు శిర మొక్క వేల్పుపెద్ద [illegible] దొరైన వానినేజాడగాంత=దేవేంద్రుడు.

86. మినుశిగ దయ్యంబు=శివుడు, సహస్రఫణివిషజ్వాలలపరిపూర్ణ పట్టెమంచంబన్న=ఆదిశేషుడు, వేయుజేతులవాడు వెలుఫు గనులన్న=సూర్యుడు, చంద్రుడు



13523